March 2018 మార్చి 2018

# విజిలెంట్

A Monthly Journal of SBISUHC

*Rights without duties make anarchy Duties without rights make slavery*
- Francis Bacon

*Eternal Vigilance is the price of liberty* - Jawaharlal Nehru

## ప్రభుత్వరంగ బ్యాంకుల విశ్వసనీయతకు విఘాతం

ఇటీవలి కాలంలో సంభవించిన కొన్ని అవాంఛనీయ పరిణామాల ఫలితంగా ప్రభుత్వరంగ బ్యాంకుల విశ్వసనీయతకు పెను విఘాతం కలిగిందనే చెప్పవచ్చు. బ్యాంక్ డిపాజిట్‌దారుల్లోను గతంలో బ్యాంకు షేర్లలో పెట్టుబడిపెట్టిన వాళ్లలోను కనిపించినంత భరోసా ఇప్పుడు కనిపించడం లేదంటే అందుకు మూడు పరిణామాలను ప్రధాన కారణంగా చెప్పవచ్చు. మొదటి కారణం స్వర్ణాభరణాల డిజైనర్ నీరవ్‌మోడీకి చెందిన గీతాంజలి గ్రూప్‌కు లెటర్స్ ఆఫ్ అండర్ టేకింగ్ (ఎల్.ఓ.యులు) జారీ చేయడానికి సంబంధించి పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో జరిగిన రూ.114 బిలియన్ల కుంభకోణం బయటపడడం. దేశంలోనే అతి పెద్ద వాణిజ్యబ్యాంక్ దక్షిణాఫ్రికాలో తన బ్యాంకింగ్ కార్యకలాపాలను నిలిపివేయాలని బ్యాంక్ ఆఫ్ బరోడా నిర్ణయించడం రెండవ కారణం. ఆ దేశ మాజీ అధ్యక్షుడు జాకొబ్‌జుమాతో తమకున్న సాన్నిహిత్యాన్ని అక్రమలాభార్జనకు వినియోగించుకున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న గుప్తాసోదరులతో - ఆర్థిక సంబంధాలు కొనసాగించిన ఏకైక బ్యాంకుగా బ్యాంక్ ఆఫ్ బరోడా ఏప్రిల్ 2016లో దర్యాప్తు సంస్థల దృష్టిలోపడింది. భారతీయ స్టేట్ బ్యాంక్ గత 19 సంవత్సరాల్లో మొట్టమొదటిసారి ఒక త్రైమాసిక కాలానికి ఆర్థిక ఫలితాల్లో నష్టాన్ని ప్రకటించడం మూడవ కారణం. ఇన్ని ప్రతికూల పరిణామాల నేపథ్యంలో గతమాసంలో నిఫ్టీ ప్రభుత్వరంగ బ్యాంకుల ఇండెక్స్ 17% పతనం కావడం కూడా ఎవరికీ ఆశ్చర్యం కలిగించలేదు. షేర్ మార్కెట్‌లో ప్రభుత్వరంగ బ్యాంకుల వాటాలు మరింత నష్టపోయే ప్రమాదముందని కూడా నిపుణులు భావిస్తున్నారు. విజయ్ మాల్యా వ్యవహారం, గుప్తా సోదరుల కేసులకంటే పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణం ఎక్కువమందిని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఎందుకంటే విజయ్‌మాల్యా, గుప్తాసోదరుల కేసుల విషయంలో బ్యాంకు బోర్డులే నిర్ణయాలు తీసుకున్నాయి. కానీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణంలో పూర్తి వివరాలు కేవలం ఇద్దరో, ముగ్గురో అధికారులకు మాత్రమే తెలుసు. బ్యాంక్ యాజమాన్యానికి తెలియకుండా ఇంత భారీస్థాయి కుంభకోణం ఎలా సాధ్యమైందన్న విషయం ఎవరికీ అంతుపట్టడం లేదని ఆర్.బి.ఐ.మాజీ డిప్యూటీ గవర్నరే వ్యాఖ్యానించారు. ఈ సంఘటన తరువాత బ్యాంకింగ్ రంగ విశ్వసనీయతే ప్రశ్నార్థకంగా తయారయింది. ఇప్పటికైన ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత దిగజారే ప్రమాదముంది.

డీమానిటైజేషన్, జి.ఎస్.టి.ల రూపంలో రెండు పెద్ద కుదుపులకు గురైన దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రభుత్వం బ్యాంకుల రీక్యాపిటలైజేషన్ రూపంలో సమకూరుస్తున్న రూ.2.11 ట్రిలియన్ నిధులు నూతన జవసత్వాలు ప్రసాదిస్తాయని ఎదురుచూస్తున్న సమయంలో ఈ సరికొత్త సంక్షోభం తలెత్తింది. ప్రభుత్వ ప్యాకేజీ ద్వారా తమకు లభించే మొత్తాన్ని ఆర్థికాభివృద్ధికి ఊతమిచ్చే రంగాలకే వినియోగిస్తామని బ్యాంకులు ప్రకటించాయి. కానీ ఇటీవల పరిణామాలు గమనిస్తే బ్యాంకులకు ప్రభుత్వం సమకూర్చే నిధులలో ప్రధానభాగం ఎన్.పి.ఏల ప్రొవిజనింగ్‌కే వినియోగింపబడుతాయని చెప్పవచ్చు. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు ప్రభుత్వం ద్వారా అందే నిధులు రూ.57 బిలియన్లు కాగా ఇటీవలి కుంభకోణం అంతకు రెట్టింపు పరిమాణంలో ఉంది. భారతీయ స్టేట్ బ్యాంక్ ఎన్.పి.ఏలకు సంబంధించి 2017 ఆర్థిక సంవత్సరంలో ప్రొవిజనింగ్ భారం రూ.60 బిలియన్‌లు పెరిగిందని మూడవ త్రైమాసిక ఫలితాల్లో ఎస్.బి.ఐ వెల్లడించింది. దీనికి తోడు అన్నిరకాలైన రుణ పునర్వ్యవస్థీకరణ పథకాల మీద ఆర్.బి.ఐ.నిషేధం విధించడంతో కొత్తగా రూ.2.8 ట్రిలియన్ల విలువైన రుణాలు ఎన్.పి.ఏలుగా మారే ప్రమాదం ఉంది. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వం ప్రకటించిన రీక్యాపిటలైజేషన్ ప్యాకేజి బ్యాంకుల అవసరాలకు సరితూగలేక పోవచ్చనే అభిప్రాయం వ్యక్తమౌతోంది.

ప్రభుత్వం బ్యాంక్ యాజమాన్యాలకు పాలనాపరమైన స్వాతంత్ర్యాన్నిచ్చి, బయటి శక్తుల ప్రభావానికిలోను కాకుండా పనిచేసే అవకాశం కల్పించడం ద్వారా మార్కెట్‌లో బ్యాంకుల విశ్వసనీయత మరింత దెబ్బ తినకుండా చర్యలు తీసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని బ్యాంకింగ్ రంగ నిపుణులు భావిస్తున్నారు.

**మనసులో మాలిన్యం వున్న వ్యక్తి ఏనాటికీ పరిపూర్ణ ఆరోగ్యవంతుడు కాలేడు.**

# ఇంటర్-సర్కిల్ కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభ మరియు ముగింపు వేడుకలు



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంటర్ సర్కిల్ కబడ్డీ టోర్నమెంట్ హైదరాబాద్‌లోని శ్రీ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో 14 మార్చి నుండి 17 మార్చి 2018 వరకు జరిగింది. మార్చి 14న ప్రారంభమైన ఈ వేడుకకు శ్రీ ప్రబోధ్ పారిఖ్, జనరల్ మేనేజర్ (నెట్ వర్క్-1), హైదరాబాద్ సర్కిల్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. శ్రీ యు.ఎన్.ఎన్.మయ్యా, జనరల్ మేనేజర్ (నెట్‌వర్క్-2), హైదరాబాద్ సర్కిల్, శ్రీ వి.వి.ఎస్.ఆర్.శర్మ, ప్రెసిడెంట్, ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్, జనరల్ సెక్రటరీ, ఎస్‌బిఐ స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్, శ్రీ సంజీవ్ కుమార్ బంద్లిష్, కన్వీనర్, యుఎఫ్‌బియు, జనరల్ సెక్రటరీ, నేషనల్ కన్ఫడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్, జనరల్ సెక్రటరీ, ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్, శ్రీ డి.టి.ఫ్రాంకో రాజేంద్ర దేవ్, ప్రెసిడెంట్, ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్, శ్రీ వై.సుదర్శన్, జనరల్ సెక్రటరీ, ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ అతిథులుగా విచ్చేశారు. శ్రీ కె.వి.బంగార్రాజు డిప్యూటీ జనరల్ మేనేజర్ మరియు సిడిఓ స్వాగతోపన్యాసం చేశారు. శ్రీ టి.సత్యనారాయణ బాబు, సెక్రటరీ, సర్కిల్ వెల్ఫేర్ కమిటీ, సెక్రటరీ రిపోర్ట్ సమర్పించారు. అనంతరం శ్రీ పి.వి.శేఖర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్) వందన సమర్పణతో సభా కార్యక్రమం ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో హైదరాబాద్ సర్కిల్, అమరావతి సర్కిల్, బెంగుళూరు సర్కిల్, భోపాల్ సర్కిల్, భువనేశ్వర్ సర్కిల్, చండీగఢ్ సర్కిల్, జైపూర్ సర్కిల్, కోల్‌కతా సర్కిల్, ముంబై సర్కిల్ మరియు పాట్నా సర్కిల్ జట్లు పాల్గొన్నాయి. ఈ సంవత్సరమే ఇంటర్ సర్కిల్ టోర్నమెంట్స్‌లో కబడ్డీని ప్రవేశ పెట్టారు. ఈ టోర్నమెంట్ మొదటిగా మన హైదరాబాద్ సర్కిల్‌లో జరగటం అదేవిధంగా మొదటి మ్యాచ్ హైదరాబాద్ మరియు అమరావతి సర్కిల్ జట్ల మధ్య జరగటం ప్రత్యేకతను సంతరించుకున్నది.

ఈ టోర్నమెంట్ ముగింపు వేడుకలు 17 మార్చి 2018న జరిగాయి. ముఖ్య అతిథిగా శ్రీ జె.స్వామినాథన్ చీఫ్ జనరల్ మేనేజర్, హైదరాబాద్ సర్కిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇతర అతిథులుగా శ్రీ యు. ఎన్.ఎన్. మయ్యా, జనరల్ మేనేజర్ (నెట్‌వర్క్-2), హైదరాబాద్ సర్కిల్, శ్రీ వి.వి.ఎస్.ఆర్.శర్మ, ప్రెసిడెంట్, ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్, జనరల్ సెక్రటరీ, ఎస్‌బిఐ స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్, శ్రీ బి.సుక్కయ్య, ప్రెసిడెంట్, ఎస్‌బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్, హైదరాబాద్ సర్కిల్, శ్రీ జి.సుబ్రహ్మణ్యం, జనరల్ సెక్రటరీ, ఎస్‌బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్, హైదరాబాద్ సర్కిల్, శ్రీ ఎన్.రాధాకృష్ణన్, ప్రెసిడెంట్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ విచ్చేశారు. టోర్నమెంట్ విజేతలుగా మొదటి స్థానంలో బెంగుళూర్ సర్కిల్ జట్టు, రెండవ స్థానంలో హైదరాబాద్ సర్కిల్ జట్టు నిలిచాయి. మూడవ స్థానంలో ముంబై సర్కిల్ నిలిచింది. విజేతలకు మరియు ఇతర జట్లకు అతిథులు బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్ సందర్భంగా బ్యాంకులో పని చేస్తున్న అంతర్జాతీయ క్రీడాకారులను ముఖ్య అతిథి సత్కరించారు.

## BANKING UPDATES

- The Indian Banks Association is planning to lobby the government against an arbitrary tax notice which seeks to extract as much as Rs. 40,000 crore from the country's banks. In a notice served earlier this month, all banks were asked to pay service tax, penalties and interest on free services offered to customers. The demand is retrospective in effect with a 12% service tax claimed since 2012, 18% interest on the amount and a 100% penalty. The notice imputes a value to every free service rendered by the bank which is not possible. Besides they also want to do it retrospectively which is difficult to say the least.
- The Reserve bank of India (RBI) has made linking of national biometric ID aadhar to bank accounts mandatory as part of its updated 'know your customer' (KYC) guidelines. This, however, will be subject to the final decision of the Supreme Court on making of Aadhar mandatory, RBI said in a circular.

నీ స్వధర్మం ముందు అసక్తుడవై ఉండు. నేర్పుతో నీ వృత్తిని నిర్వహించు.

# సమాజం పట్ల బాధ్యతను నిర్వర్తిస్తున్న ఎస్‌బిఐ మహిళా ప్రగతి సేవాసమాజం




**ఎస్**బిఐ మహిళా ప్రగతి సేవా సమాజం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఉత్సాహంగా జరిగింది. లోకల్ హెడ్డాఫీసు ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్) శ్రీ పి.వి.శేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మన యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కా॥ఎన్.రాధాకృష్ణన్, కా॥వి.వి.యస్.ఆర్.శర్మ, ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కా॥బి.సుక్కయ్య, కా॥డి.సుబ్రహ్మణ్యం అతిథులుగా విచ్చేశారు. మహిళా సమాజం అధ్యక్షురాలు శ్రీమతి సి.సంధ్య అధ్యక్షత వహించారు.

ప్రార్థనా గీతంతో సభ ప్రారంభించబడింది. శ్రీమతి సంధ్య తన అధ్యక్ష ఉపన్యాసంలో ఎస్‌బిఐ మహిళా ప్రగతి సేవా సమాజం ఏర్పడిన ఉద్దేశ్యాన్ని వివరించారు. సమాజం పట్ల మన బాధ్యతను కొంతవరకైనా నెరవేర్చాలనే మంచి ఆలోచనతో పూర్వీకులు (సీనియర్లు) తీసుకున్న నిర్ణయాన్ని తమ తరం ఇప్పటివరకు కొనసాగిస్తున్నదని, రాబోయే రోజుల్లో నూతన తరం దీనిని మరింత ముందుకు తీసుకు వెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్య అతిధి శ్రీ పి.వి.శేఖర్ తన ప్రసంగంలో మహిళా సమాజం చేస్తున్న కృషిని అభినందించారు. సమాజం చేస్తున్న మంచి కార్యక్రమాలకు మేనేజ్‌మెంట్ ఎల్లప్పుడూ తన సహాయాన్ని సహకారాన్ని అందిస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పెయింటింగ్, ఆటలు, వక్తృత్వ పోటీలలో విజేతలకు అభినందనలు తెలిపారు.

శ్రీ వి.వి.యస్.ఆర్.శర్మగారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని అయినా ఎంతో ధైర్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. అనేక రంగాలలో అభివృద్ధి సాధిస్తున్నారని, అందుకు స్టేట్ బ్యాంక్‌లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులే నిదర్శనమన్నారు. ఎస్‌బిఐఎస్‌యుహెచ్‌సి మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారికి అన్ని విషయాలలోను అండగా నిలబడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవటం తనకెంతో ఆనందంగా ఉందన్నారు.

SBIOA అధ్యక్షులు శ్రీ సుక్కయ్య తన ప్రసంగంలో మహిళలు శక్తి స్వరూపిణులని, వారు చేయలేని పని, చేరలేని స్థానం ఏదీ లేదన్నారు. కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ బాధ్యతలు రెండింటినీ సమన్వయం చేసుకుంటూ తమను తాము నిరూపించుకోవటం సామాన్య విషయం కాదన్నారు.

SBIOA ప్రధాన కార్యదర్శి శ్రీ డి.సుబ్రహ్మణ్యంగారు మహిళలు సమాజానికి మూలస్థంభాల్లాంటి వారని కొనియాడారు. ఆఫీసర్స్ అసోసియేషన్‌గా తాము మహిళా అధికారులకు మరిన్ని సౌకర్యాలు కలుగజేయటం కోసం ప్రయత్నం చేస్తున్నామన్నారు.

SBISUHC అధ్యక్షులు శ్రీ ఎన్.రాధాకృష్ణన్‌గారు మహిళలు, ముఖ్యంగా ఉద్యోగులు ఎంతో శక్తి సామర్థ్యాలు కలిగి ఉంటారన్నారు. పై స్థాయికి ఎదగటానికి అనేక అవకాశాలు, అర్హతలు ఉన్నప్పటికీ కుటుంబం కోసం వాటిని త్యాగం చేయాల్సి వస్తోందన్నారు. తన వంటి నాయకులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తున్నారంటే కుటుంబంలోని స్త్రీల పూర్తి సహకారం వల్లనేనని, దీనిని అందరూ గుర్తించగలగాలన్నారు.

మహిళా ప్రగతి సేవా సమాజం సెక్రటరీ శ్రీమతి పద్మశ్రీ సెక్రటరీ రిపోర్టు ప్రవేశపెట్టారు. మహిళా సమాజం ఏర్పడిన నాటి నుండి అనేక చారిటీ కార్యక్రమాలను చేపడుతున్నదని, దానికి లోకల్ హెడ్డాఫీసు ప్రాంగణం పరిధిలోని అన్ని శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులు పూర్తి సహకారం అందిస్తున్నారన్నారు. ప్రతి ఏటా ఆర్థికంగా ఆసరా కావలసిన కొన్ని సంస్థలు, కొంతమంది సభ్యులను ఎంచుకుని వారికి ఆర్థిక సహకారం అందిస్తున్నామని, వారిలో హైదరాబాద్ చిల్డ్రన్ ఎయిడ్ సొసైటీ, మాతా పితరుల సేవాసదనం వంటి అనాథ గృహాలు, వృద్ధాశ్రమాలు ఉన్నాయన్నారు.

అనంతరం ముఖ్య అతిథి మరియు ఇతర నాయకుల చేతుల మీదుగా స్వచ్ఛంద సంస్థలకు చెక్కులను అందజేశారు.

LHO, Hyderabad కాంపౌండ్‌లో పనిచేసే మహిళా ఉద్యోగులకు మహిళా దినోత్సవం సందర్భంగా ఆటలు, వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. సభ ప్రారంభానికి ముందుగా శ్రీమతి అనూష సారథ్యంలో మహిళా ఉద్యోగులు ప్రదర్శించిన స్కిట్ అందరినీ అలరించటమే కాక ఆలోచింపజేసింది. ప్రదర్శకులను ప్రతి ఒక్కరూ అభినందించారు.

కార్యక్రమానికి SBISUHC హెడ్ క్వార్టర్స్ డిజిఎస్‌లు కా॥శ్రీరాం, కా॥శ్రీనివాస శర్మ, జనరల్ ట్రెజరర్ కా॥టి.సుబ్బారావు, ట్రెజరర్ కా॥శాండిల్య, సిడబ్ల్యుసి సెక్రటరీ కా॥టి.సత్యనారాయణ బాబు హాజరయ్యారు. మొత్తం ప్రోగ్రాం విజయవంతం కావటంలో LHO కాంపౌండ్‌లోని అన్ని శాఖల లోకల్ సెక్రటరీలు, సికిందరాబాద్ మాడ్యూల్ అసిస్టెంట్ ట్రెజరర్ కా॥చెన్నారెడ్డి పూర్తి సహకారం అందించారు.

## హైదరాబాద్ సర్కిల్ కల్చరల్, స్పోర్ట్స్ మరియు లిటరరీ మీట్




భారతీయ స్టేట్ బ్యాంక్ హైదరాబాద్ సర్కిల్ లిటరరీ, కల్చరల్ అండ్ స్పోర్ట్స్ మీట్ హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 23, 24 మార్చి 2018న జరిగాయి. శ్రీ ప్రబోధ్ పారిఖ్, జనరల్ మేనేజర్ (నెట్ వర్క్-1), హైదరాబాద్ సర్కిల్ ముఖ్య అతిథిగా ఇందులో పాల్గొన్నారు. శ్రీ యు.ఎన్.ఎన్. మయ్యా, జనరల్ మేనేజర్ (నెట్ వర్క్-2), హైదరాబాద్ సర్కిల్, శ్రీ కె.వి.బంగార్రాజు డిప్యూటీ జనరల్ మేనేజర్ మరియు సిడిఒ, శ్రీ వి.వి.ఎస్.ఆర్.శర్మ, ప్రెసిడెంట్, ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్, జనరల్ సెక్రటరీ, ఎస్‌బిఐ స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్, శ్రీ బి. సుక్కయ్య, ప్రెసిడెంట్, ఎస్‌బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్, హైదరాబాద్ సర్కిల్, శ్రీ జి.సుబ్రమణ్యం, జనరల్ సెక్రటరీ, ఎస్‌బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్, హైదరాబాద్ సర్కిల్, శ్రీ ఎన్.రాధాకృష్ణన్, ప్రెసిడెంట్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్, హైదరాబాద్ సర్కిల్, ఈ వేడుకలకు అతిథులుగా హాజరయ్యారు. శ్రీ కె.వి.బంగార్రాజు డిప్యూటీ జనరల్ మేనేజర్ మరియు సర్కిల్ సిడిఒ స్వాగతోపన్యాసం చేశారు. శ్రీ టి.సత్యనారాయణ బాబు, సెక్రటరీ, సర్కిల్ వెల్ఫేర్ కమిటీ, సెక్రటరీ రిపోర్ట్ ప్రవేశపెట్టారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు మరియు పోటీలు నిర్వహించారు. శ్రీ వై.శ్రీనివాసరావు, సెక్రటరీ, లోకల్ ఇంప్లిమెంటేషన్ కమిటీ హైదరాబాద్ ఎల్‌హెచ్ఒ కాంపౌండ్, అతిథులకు స్వాగతం పలికారు.

24 మార్చి 2018న ఉస్మానియా యూనివర్సిటీలో స్పోర్ట్స్ ఈవెంట్స్‌ను శ్రీ ఎన్.వి.ఎస్. వేదమూర్తి, ట్రెజరర్, ఎస్‌బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్, శ్రీ బి.హెచ్.వి.వి.ఎస్. శ్రీనివాసరావు, డిజిఎస్, ఎస్‌బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్, శ్రీ ఆర్.శ్రీరామ్, డిజిఎస్ ఎస్‌బిఐ స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ ప్రారంభించారు. ఆ రోజు సాయంత్రం ముగింపు వేడుకలు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగాయి. విజేతలకు శ్రీ పి.వి.శేఖర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్), శ్రీ జి.సూర్యప్రకాశరావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్, శ్రీ ఎన్.రాధాకృష్ణన్, ప్రెసిడెంట్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్, హైదరాబాద్ సర్కిల్, శ్రీ బి.రంగనాథ్, డిజిఎస్, ఎస్‌బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్, హైదరాబాద్ మాడ్యూల్, శ్రీ టి.సత్యనారాయణ బాబు, సెక్రటరీ, సర్కిల్ వెల్ఫేర్ కమిటీ, బహుమతులు అందించారు. శ్రీ జి.సూర్యప్రకాశరావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్ మరియు ప్రెసిడెంట్, లోకల్ ఇంప్లిమెంటేషన్ కమిటీ వందన సమర్పణ గావించారు.

## AUDITORS' ROLE IN BANKS UNDER CLOUD

Auditors are facing questions as to how the fraud at Punjab National Bank (PNB) went on for six years and how they failed to detect it.

The process seems foolproof. A branch such as Mumbai's Brady House, which is a corporate-focused one, is headed by a branch manager who holds the rank of an assistant general manager. In such branches, a senior official is designated as 'concurrent auditor', who tracks all the transactions of the branch and at the end of the day generates an audit report. This report can be opened only by the branch manager in a specified room. Both the concurrent auditor and the manager sign the report and then it goes to the head office.

The auditor reports directly to the head office and nobody can manipulate the auditor's work. "It is quite surprising that a few people, including one clerk, could continue issuing LoUs (letters of undertaking) of vast amounts without any checks and balances," said a banker.

However, there is a catch. If the transaction is not done using the bank's core banking system (CBS), the concurrent auditor has a slim chance of catching any discrepancy unless he is industrious enough to scrutinise every aspect of the operations daily.

"One person cannot do it. If the transaction has not been done using the CBS, the auditor cannot catch any discrepancy," said a senior public sector banker. Usually, these concurrent auditors do not have an easy relationship with bank officials, from the head office to branch level, some senior bankers said.

"Usually these people are on the verge of retirement or have been given the assignment as a punishment posting. Their job is essentially to sign vouchers. If a system-generated voucher does not come to them, they are least bothered," said a retired chairman of a large public sector bank (PSB). There is another set of auditors called internal auditors. Ideally, they should have caught the fraud. Even if a SWIFT (Society for Worldwide Interbank Financial Telecommunication) system sits outside the CBS, it does leave a trail and eventually gets linked up with the CBS through the nostro account overseas. Any foreign branch audit should have easily picked up the amount hanging. However, the issue again is lack of training and interest. These are bank employees who join the audit department from other centres on deputation for around three years. Depending upon the size of the branch, an internal audit is conducted once, or a couple of times in a year.

The problem here is that internal auditors are good at accounts, but they are not trained to track foreign exchange transactions.

Since the number of specialists is very small in PSBs for doing treasury and foreign exchange operations, they are on the same job for years on end, though the practice is to shift positions every three years. Due to lack of skills, internal auditors are solely dependent on these specialists in the bank. Bankers said if the specialist wanted to fudge something, chances of him getting caught were slim.

There is another kind of audit called statutory audit. This is done by outside auditors who are highly trained and specialised. However, they do not necessarily visit branches but rely on internal audit reports to collate the branch-based data.

Finally come the auditors of the Reserve Bank of India. Their job is mainly in the head office. This auditing is for risk-based supervision and not necessarily for the daily operations of a bank, said a person familiar with the process. However, the recent scam points out to a wider collusion than the initial numbers put out by PNB, experts said.

When a guarantee is generated by a bank, the beneficiary bank sometimes wants to verify with the issuer bank if the payment has to be done. This is not done always, but when there are hundred such guarantees, ideally there should be some verifications. The SWIFT system is not integrated with the CBS of banks, but sits outside as a separate unit, bankers said. But, because of the two-way communication, it is quite difficult to do a fraud involving the SWIFT.

The verification call comes to the zonal office of the bank and not to the branch where it was originated, said bankers. In that case, there is no chance that the employee who generated the guarantee could access it.

# BANK UPDATES

▶ Payment of interest on deposit maturing on non-business working day : In terms of RBI guidelines on Term Deposits is maturing for payment on a non-business working day, interest shall be paid at the originally contracted rate on the Original Principal deposit amount for the non-business working day for the intervening period. In case of STDR and Recurring Deposits, interest shall be paid for the intervening non-business working day on the maturity value as per Circular No. NBG/PBU/LIMA-TD/35/2017-18.

▶ Salaries & Allowances of e-ABs employees payment of adjusting allowance : The ECCB approved to pay the difference amount of Rs. 290/- as "Adjusting Allowance" to all employees of e-ABs, who were placed as 'Associates' after the merger under CPS and were drawing the 'Special Pay' of Rs. 1,930/- in e-ABs. The allowance shall be paid till the employee's next higher in cadre promotion. In case the employee got out-of-cadre promotion the allowance shall be stopped. For details refer : e-Cicular : CDO/P&HRD-IR/102/2017-18 dt. 12-03-2018.

▶ Award : Review of Bed & ICU charges : It has been decided to revise the current ceiling of Bed / ICU charges payable to Award Staff under improved Medical Aid & Hospitalisation Schemes of the Bank as bed charges Rs. 1,600/- and ICU charges Rs. 4,000/-. The revised ceilings shall be effective from 23-03-2018. For details refer e-Circular No. CDO/P&HRD-IR/110/2017-18 dt. 23-03-2017.

▶ Inclusion of children as guarantor in IHL Scheme : IHL Scheme is reviewed and improved by the Bank from time to time so that it takes care of requirements of employees. The ECCB of the Bank in its meeting dated 21-03-2018 has approved the following modification in the IHL Scheme :-

1. The income of spouse / children may be considered for reckoning of loan eligibility.
2. The names of children may be included as guarantor only.

For other terms and conditions refer e-Circular No.CDO/P&HRD-IR/119/2017-18 dt. 31-03-2018.

## విరాళాలు

| పేరు | బ్రాంచి | విరాళం |
|---|---|---|
| ఆర్. ఇ. వి. రమణ | చిత్తూరు | 6,367/- |
| పి. జి. ఎన్. వరప్రసాద్ | చిత్తూరు | 6,367/- |
| టి. ఎస్. చంద్రశేఖర్ | చిత్తూరు | 5,116/- |
| ఎమ్. నూనయ్య | RBO, మహబూబ్‌నగర్ | 5,000/- |
| మాణిక్యప్ప చౌదరి | RBO, మహబూబ్‌నగర్ | 5,000/- |
| జి. గజలక్ష్మి | కె. జి. సత్రమ్ | 2,116/- |
| ఎస్. కిరణ్ కుమార్ | అదాలత్ రోడ్, హనుమకొండ | 2,116/- |
| సిహెచ్. కొమరయ్య | హనుమకొండ | 2,016/- |
| పి. దామోదర్ | పుంగనూర్ ఎడిబి | 2,001/- |
| జి. మధు | పుంగనూర్ | 2,001/- |
| బి. హారిక | కోదాడ | 1,116/- |
| డి. అబ్బి రెడ్డి | ఆదోని | 1,116/- |
| ఎస్. పి. కె. భాషా | తేలప్రోలు | 1,116/- |
| ఎన్. శ్రీధర్ | పలమనేరు | 1,000/- |
| సి. నాగరాజ | బంగారుపాలెం | 1,000/- |
| ఆర్. లీలావతమ్మ | మదనపల్లి | 1,000/- |
| జి. లక్ష్మమ్మ | మదనపల్లి | 1,000/- |
| సి. నారాయణ | అంగల్లు | 1,000/- |
| కె. రవి | చంద్రగిరి ఎడిబి | 516/- |
| వి. డేవిడ్ | గ్రీమ్స్‌పేట | 516/- |
| ఎమ్. వాసు | పోస్టల్ కాలని, చిత్తూరు | 506/- |

**యూనియన్‌పై అభిమానంతో విరాళాలనందించిన ఈ కామ్రేడ్లందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.**

## FASCINATING FACTS

- Tachophobia is the fear of speed.
- Zoophobia is the fear of animals.
- Sesquippedaliophobia is the fear of long words.
- Triscadecaphobia is the fear of the number 13.
- Lion's can't roar until the age of 2.
- An office desk has 400 times more bacteria than a toilet.
- You have over 600 muscles.
- All owls lay white eggs.
- Mapping is older than writing.
- The bigger the orange the sweeter sweeter it is.

**వేలకు వేలు నీతులు చెప్పడం బదులు ఒక మంచి పని చేయడం మేలు.**

## HAND WASHING REALLY DOES REDUCE INFECTION, TRIAL SCHEME FINDS

Three-year study involving 20,000 adults shows increased washing of hands leads to drop in acute respiratory, influenza-type and gastronintestinal illnesses.

The scheme that educates adults about proper hand-washing techniques has offered the first conclusive evidence that washing your hands makes a difference in reducing infection.

While hand washing has been accepted as important for reducing the spread of viruses and infections for many years, a three-year study involving more than 20,000 British adults, the results of which are published in the Lancet, is the first large-scale randomised test to confirm that increased hand washing leads to lower rates of infection among adults.

"Until this trial it wasn't really clear whether hand washing really did work. We had evidence from other settings [notably studies conducted in developing countries and a study of very young children in Australia], but not in a westernised setting among adults," said lead researcher of primary care research at the University of Southampton.

The trial found that adults who were given access to the online materials, which asked them about their hand-washing practices, and provided education on the spread of germs and viruses, and information about the most important times to wash their hands, saw a 15% to 25% reduction in infections compared with the control group.

The group who were educated about the importance of hand washing increased the average number of times a day they washed their hands from six to 10 times. They went on to report lower infection rates for acute respiratory, influenza-type and gastronintestinal illnesses. They were also 10% less likely to pass on these infections to other members of their household. When the group who had seen the campaign did get an infection, they reported a shorter duration of the illness (9.2 days) than the control group (10.6 days).


"I think people might be a little bit unsure that washing your hands might really be effective in preventing transmission, there's a bit of skepticism about that. But we now know that is the case. I think one of the striking things is you don't only protect yourself, you also protect your family members, and presumably your colleagues as well," said a researcher.

A similar hand-washing education campaign made available to the wider public could lessen the burden on the NHS during winter months, suggest the study's authors, as the trial found that those who had seen the reminders about hand washing reported 10% fewer visits to their GP each year. They also required fewer antibiotic prescriptions, which researcher said was a very significant finding due to current attempts to reduce antibiotic use.

The study also suggested that online campaigns to encourage hand washing could be useful in the event of a pandemic, as the internet is the first place people turn for information at the outbreak of a pandemic, and it is crucial to change people's behaviour in order to slow down the spread of infection.

"The idea is, in a pandemic, if people don't change their behaviour, primary care gets overwhelmed, then secondary care gets overwhelmed. So what you need to do is slow down transmission so services can keep on going," said the same researcher.

## VIGILANT - CARTOON



**చెడును సహించి ఊరుకుంటే అది, మొత్తం వ్యవస్థనే విషపూరితం చేస్తుంది.**

## e-CIRCULARS ISSUED DURING FEBRUARY - 2018

""REVISION OF INTEREST RATES ON NRE AND NRO BULK " TERM DEPOSITS (RS. 1 CRORE AND ABOVE) W.E.F. 30.01.2018"
NBG/PBBU/NRI-DEPOSIT/33/2017 - 18 DATED 01/02/18

"REVISION OF MARGINAL COST OF FUNDS BASED" LENDING RATE (MCLR) WITH EFFECT FROM 01.02.2018"
CCO/CPPD-ADV/111/2017 - 18 DATED 02/02/18

"MANUAL ON LOANS AND ADVANCES UPDATED AS ON "31ST DECEMBER 2017"
CCO/CPPD-ADV/112/2017 - 18 DATED 02/02/18

"DETECTION OF COUNTERFEIT CURRENCY NOTES AT "RBI IN REMITTANCE FROM BRANCHES INCLUSION OF "DATA IN CCR BY THE BRANCHES ON THE BASIS OF RBI ADVICE"
NBG/AGNYBKG-CC/16/2017 - 18 DATED 02/02/18

"STAFF: MISCELLANEOUS PAYMENT OF DEARNESS "ALLOWANCE FOR THE MONTHS OF FEBRUARY," MARCH & APRIL 2018"
CDO/P&HRD-IR/90/2017 - 18 DATED 03/02/18

HR CODE OF CONDUCT SOCIAL MEDIA USAGE POLICY
CDO/P&HRD-PM/91/2017 - 18 DATED 03/02/18

REHBU- HOME LOANS CLARIFICATIONS ON PMAY-CLSS (URBAN)
NBG/RE,H&HD-HL/51/2017 - 18 DATED 03/02/18

REHBU: HOME LOANS SBI SURAKSHA- MODIFICATION
NBG/RE,H&HD-HL/52/2017 - 18 DATED 03/02/18

"STAFF ACCOUNTABILITY REVISION IN CUT OFF LIMIT FOR" SCRUTINY BY VIGILANCE DEPARTMENT"
CCO/CPPD-ADV/113/2017 - 18 DATED 03/02/18

SANJEEVANI' – SBI HR HELPLINE
CDO/P&HRD-CDS/92/2017 - 18 DATED 05/02/18

"REAL ESTATE AND HOUSING BUSINESS UNIT MODIFICATION "IN "DUS KA DUM" HOME LOAN CAMPAIGN"
NBG/RE,H&HD-HL CAMPA/53/2017 - 18 DATED 05/02/18

"AGRI BUSINESS : AGRI GOLD LOANS – REVISED GOLD "APPRAISER CHARGES."
"NBG-AB-IC&GL/ABU-ICGL-GOLDLOAN"/4/2017 - 18" DATED 05/02/18

"AGRI BUSINESS: NEW AGRI LOAN PRODUCT MUDRA DAIRY "LOAN SCHEME"
NBG/ABU/PDM-DAIRY FI/50/2017 - 18 DATED 07/02/18

SAVINGS BANK ACCOUNT CLOSURE CHARGES
NBG/PBU/LIMA-SB/33/2017 - 18 DATED 09/02/18

INCOME LEAKAGE IN NPA ACCOUNTS
CCO/CPPD-NPA/116/2017 - 18 DATED 09/02/18

"GREEN CHANNEL COUNTER (GCC) REVISED DAILY "WITHDRAWAL LIMIT AS PART OF ATM/DEBIT CARD" WITHDRAWAL LIMIT (CARD VARIANT WISE)"
NBG/NBG/AC-NBG/4/2017 - 18 DATED 09/02/18

"CAREER DEVELOPMENT SYSTEM (CDS) APPLICABILITY TO "NEW RECRUITS WITH LESS THAN 6 MONTHS OF SERVICE"
CDO/P&HRD-CDS/94/2017 - 18 DATED 12/02/18

"REHBU: HOME LOANS MODIFICATION IN EXISTING" PMAY-CLSS (MIG-I & II) SCHEME"
NBG/RE,H&HD-HL/54/2017 - 18 DATED 14/02/18

"NRI SERVICES: FREE POST OFFICE (P.O.) BOX SERVICES "FOR NRI CUSTOMERS"
NBG/PBBU/NRI-GEN/34/2017 - 18 DATED 16/02/18

"AML/CFT SUSPICIOUS TRANSACTIONS OBSERVED IN "SEVERAL ACCOUNTS SENSITIZATION OF STAFF"
CFO/AML-CFT-MEASURES/10/2017 - 18 DATED 16/02/18

"STAFF: MISCELLANEOUS GROUP INSURANCE SCHEME" FOR EMPLOYEES SAMPOORN SURAKSHA SCHEME 82001572405"
CDO/P&HRD-PM/96/2017 - 18 DATED 20/02/18

ESSAY COMPETITION – 2018
CDO/P&HRD-CM/97/2017 - 18 DATED 21/02/18

"TDS ON SALARIES OF EMPLOYEES FINANCIAL YEAR 2017-18" (ASSESSMENT YEAR 2018-19)"
CDO/P&HRD-PM/98/2017 - 18 DATED 21/02/18

REHBU: INDIVIDUAL STAFF HOUSING LOAN
NBG/RE,H&HD-HL/55/2017 - 18 DATED 23/02/18

"REHBU: RISK SCORING MODEL FOR LOAN AGAINST PROPERTY" SCHEME"
NBG/RE,H&HD-HL/56/2017 - 18 DATED 23/02/18

"MASTER CIRCULAR UNIFORM INTERNAL LAYOUT, ELEVATION "AND COLOUR SCHEME OF BRANCHES"
NBG/BRNWM-BRANCHES/8/2017 - 18 DATED 27/02/18

"REVISION IN INTEREST RATES ON DOMESTIC BULK TERM "DEPOSITS (RUPEES ONE CRORE & ABOVE) W.E.F. 28.02.2018"
CFO/IT-ALM-INTEREST/8/2017 - 18 DATED 27/02/18

"INTEREST RATES ON RETAIL DOMESTIC TERM DEPOSITS" (BELOW RUPEES ONE CRORE) W.E.F. 28TH FEBRUARY 2018"
CFO/IT-ALM-INTEREST/9/2017 - 18 DATED 27/02/18

"GOLD LOANS: AGRI GOLD LOAN AND PBBU GOLD LOAN MARKET" VALUE AND ADVANCE VALUE OF GOLD EFFECTIVE FROM" 01/03/2018"
NBG/PBBU-PMD-GL/17/2017 - 18 DATED 28/02/18

"REVISION OF MARGINAL COST OF FUNDS BASED LENDING RATE" (MCLR) WITH EFFECT FROM 01.03.2018"
CCO/CPPD-ADV/122/2017 - 18 DATED 28/02/18

**Members may send their suggestions / contributions to the Editor, Vigilant either by post to Union Office or through e-mail ID : sbisuhc.vigilant@gmail.com**

Editor, Printed & Published by : V.V.S.R. SARMA, General Secretary, SBISUHC, C/o. SBI Buildings, Bank Street, Hyderabad-500 095.
Printed at : Mallikarjuna Press, Hyderabad - 500 029.